## డ్రైనేజీలను ఆక్రమిస్తే కూల్చివేస్తాం

### మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 19–: ప్రధాన వీధుల్లోని డ్రైనేజీలను ఆక్రమిస్తే కూలగొడతామని మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డిహెచ్చరించారు. శుక్రవారంపట్టణంలోని 1–18–20 –25–28– వార్డులో అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ అంకిరెడ్డి. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి తో కలిసి కమిషనర్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పలు వీధుల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీలపై నిర్మించిన ఆక్రమణ లను కూల్చివేయాలని సిబ్బందిని ఆదేశించారు.

## టిడిపి పార్టీ నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి గా ఎన్ఎండి ఫరూక్ నామినేషన్




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 19–తెలుగుదేశం పార్టీ నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్ఎండి ఫరూక్ తన పార్టీ కార్యాలయం నుండి నామినేషన్ దాఖలు చేసేందుకు చాలా అట్టహాసంగా నంద్యాల ఎమ్మార్వో కార్యాలయం నందు నంద్యాల నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రాహుల్ కుమార్ రెడ్డికి తన నామినేషన్ పత్రాలను ఎన్ఎండి ఫరూక్ అందజేశారు . వారితోపాటు నంద్యాల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి , రాష్ట్ర కార్యదర్శి రామచంద్ర రావు , కొట్టాల శివుడు , ఎలిశెట్టి హరినాథ్ వారితో ఉన్నారు. ఈ సందర్భంగా నామినేషన్ దాఖలు చేసినా అనంతరం ఎన్ ఎం డి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల చరిత్రలో ఇదొక మరువలేని ఘట్టంగా మిగిలిపోతుందని తెలుగుదేశం పార్టీ నంద్యాలలో విజయ దుందుభి మోగించబోతుందని ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టే సమయం ఆసన్నమైంది అన్నారు . వైఎస్ఆర్సిపి ప్రభుత్వం చేసింది ఏమీ లేదని ఎన్నో పథకాలు ఎన్నో హామీలు ఇస్తామని కళ్ళబుల్లో మాటలు చెప్పి ఈ ఐదు సంవత్సరాల కాలయాపన చేసి ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు . నంద్యాలలో నేను మంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు . ఈ సందర్భంగా ప్రజలందరికీ 2024 మే 13న జరిగే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నేను (ఎన్ఎండి ఫరూక్ గారికి) , నంద్యాల ఎంపీగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరి గారికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకుందామన్నారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వైసీపీ పార్టీ తోనే అభివృద్ధి

### వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 19–నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 21 వార్డు నూనెపల్లి బెన్నీ కాంప్లెక్స్ బొగ్గులేని ప్రాంతాలలో రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్ మాజీ కౌన్సిలర్ అమృతరాజు ఆధ్వర్యంలో వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచ బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా మున్సిపల్ ఛైర్ పర్సన్ మాబున్నిసా. ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్ఆర్ ప్రభుత్వంలో అందించిన సంక్షేమ పథకాలు అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ మే 13వ తేదీన జరగబోవు ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ఇండిపెండెంట్ కౌన్సిలర్ టిడిపి లో చేరిక

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 19–, నంద్యాల పట్టణంలో 12 వార్డు ఇండిపెండెంట్ కౌన్సిలర్ ఖండే శ్యాంసుంధర్ లాల్ మరియు పట్టణంలో అర్య వైశ్య ప్రముఖులు లోకేష్ సమక్షంలో తెలుగు దేశం పార్టీ లో శుక్రవారం చేరారు . లోకేష్ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు . అందరూ పార్టీ విజయం కోసం పనిచేయాలని కోరారు.



# బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి కండువా కప్పుకున్న వై సి పి కార్పొరేటర్ జయరాముడు మాజీ కార్పొరేటర్ సంజన్న

కర్నూలు నగరంలోని స్థానిక షరీఫ్ నగర్ లోని 30 వార్డు కార్పొరేటర్ కాశేపోగు జయరాముడు మరియు మాజీ కార్పొరేటర్ కాశేపోగు సంజన్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మరియు బైరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి కండువా కప్పుకున్నారు ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ సంజన్న మాట్లాడుతూ వైసిపి అరాచక పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని తమ వార్డులలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదని ఇంతకుముందు సిపిఎం పార్టీలో టిడిపి పార్టీలో పని చేశానని కొన్ని అనివార్య కారణాల వలన వైసీపీలో ఉన్నామని కానీ ఇంతకుముందు ఉన్న పార్టీలకు ఈ శాడిస్ట్ ప్రభుత్వానికి చాలా వ్యత్యాసం ఉందని టిడిపి సిద్ధాంతాలు ఎప్పుడూ ప్రజల అభివృద్ధిని కాంక్షిస్తారని కావున టిడిపి పార్టి సిద్ధాంతాలను మేము టిడిపి కండువా కప్పుకున్నమని ప్రజాల టిడిపి ని నమ్మి బైరెడ్డి శబరి మరియు గౌరు చేరుతా రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించే దిశగా





పనిచేయాలని ప్రతి ఓటరు వైసిపిని చరమగీతం పాడాలని కోరారు అలాగే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలను ఈ ప్రభుత్వం ఇబ్బంది పెట్టినంతగా ఇప్పటివరకు నేను ఏ ప్రభుత్వాన్ని చూడలేదని ప్రతి పథకంలో ఒక మోసమేనని తమ ప్రభుత్వం ఏర్పడినాక కచ్చితంగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని శ్రీకృష్ణ జన్మ స్థలానికి పంపిస్తామని బైరెడ్డి శబరి ఒక డాక్టర్ గా ప్రజలకు ఎన్నో సేవలు చేసిందని తన గొంతుకను ప్రజల తరపున పార్లమెంటులో వినిపించి ప్రజలు కావలసిన సేవలను ముందు ఉంచుతుందని వచ్చేనెల మే 13న జరిగే ఎన్నికలలో టిడిపి నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరిని భారీ మెజారిటీతో గెలిపించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు భారీగా పాల్గొన్నారు

# ఎన్నికల వ్యయ పరిశీలకులకు ఫిర్యాదులు, సలహాలు


### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కె శ్రీనివాసులు



---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 19–సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల వ్యయసంబంధిత అంశాలపై ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీలు, అభ్యర్థులు ఎవరైనా ఎన్నికల వ్యయ పరిశీలకులకు ఫిర్యాదులు చేయవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు ఎస్. మణికందన్, ఆళ్లగడ్డ, బనగానపల్లె, డోన్ అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు కిరణ్ తొట్టుపురం అశోకన్, శ్రీశైలం, నందికొట్కూర్, నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు టికారాం మీనాలు బుధవారం జిల్లాకు వచ్చారన్నారు. ఎన్నికల వ్యయ సంబంధిత అంశాలపై ఫిర్యాదులు, ఎన్నికల నిర్వహణపై సందేహాలుంటే ఫోన్ చేయదలచిన వారు నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ ఎస్. మణికందన్ మొబైల్ నెంబర్ 82478 16828 కు, ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్ 08514 – 293910 కు ఫోన్ చేయవచ్చన్నారు. ఆళ్లగడ్డ, బనగానపల్లె, డోన్ అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ కిరణ్ తొట్టుపురం అశోకన్ మొబైల్ నెంబర్ 82478 07586 కు, ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్ 08514 – 293911 కు ఫోన్ చేయవచ్చన్నారు. శ్రీశైలం, నందికొట్కూర్, నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ టికారాం మీనా మొబైల్ నెంబర్ 63006 37529 కు ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్ 08514 – 293912 కు ఫోన్ చేసి తమ ఫిర్యాదులను, సలహాలను ఇవ్వవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నామినేషన్లు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 19–నామినేషన్ల ప్రక్రియలో భాగంగా రెండో రోజైన శుక్రవారం నాడు నంద్యాల జిల్లాలోని శ్రీశైలం, నందికొట్కూరు, నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గాలకు ఆరు మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులకు సమర్పించారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గానికి, ఆళ్లగడ్డ, డోన్, బనగానపల్లె అసెంబ్లీ నియోజకవర్గాలకు అభ్యర్థులు ఎవరు తమ నామినేషన్లు దాఖలు చేయలేదని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు. పోటీ చేసిన అభ్యర్థులు శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గం1)సయ్యద్ మహమ్మద్ సికిందర్ బాషా, జై భారత్ నేషనల్ పార్టీ. 2)శిల్పా చక్రపాణి రెడ్డి, వైయస్సార్సీపి. నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గం1)గద్దల లాజర్, బహుజన సమాజ్ పార్టీ2)పల్లె నాగరాజు, ఇండియా ప్రజా బంధు పార్టీ ఇండియా. 3)వెంకటేశ్వర్లు, జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ. నంద్యాల అసెంబ్లీ నియోజక వర్గం1)ఎన్ఎండి ఫరూఖ్, తెలుగుదేశం పార్టీ నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు . మిగతా నియోజకవర్గాల్లో ఎవరు కూడా నామినేషన్ దాఖలు చేయలేదని తెలిపారు.

## కలెక్టరేట్‌లో ఓటు హక్కు వినియోగంపై సంతకాల ప్రచారం

### భారీ ఫ్లెక్సీపై సంతకం చేసిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు

---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 19–ప్రతి ఓటు విలువైనదని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని దృఢమైన ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్లో స్వీప్ యాక్టివిటీలలో భాగంగా ఓటు హక్కు వినియోగంపై సంతకాల ప్రచారభారీఫ్లెక్సీని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భారీ ఫ్లెక్సీపై ముందుగా సంతకం చేశారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కునువినియోగించుకునిచైతన్యవంతమైన ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పేందుకు భాగస్వామ్యం కావాలన్నారు. లోక్ సభ మరియు ఆంధ్రప్రదేశ్ శాసనసభ సాధారణ ఎన్నికలలో ఎలాంటి బెదిరింపులు, ప్రలోభాలకు గురికాకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన సంతకాల సేకరణ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఓటర్లు పాల్గొనాలని పిలుపు నిచ్చారు.



# మహానంది మండలంలో వైసీపీ నేతలు టిడిపి లో చేరిక

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 19–, శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గం లోని మహానంది మండలం లో వైసీపీ ప్రముఖ బలమైన నేతలు తెలుగుదేశం పార్టీలో భారీగా చేరికలు. శ్రీశైలం నియోజకవర్గం అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి తదితరుల సమక్షంలో వైఎస్ఆర్సిపి పార్టీని వీడి బుడ్డారెడ్డి గారి శ్రీనివాస్ రెడ్డి ఆయన కుమార్తెలు తెలుగుదేశం పార్టీలో చేరారు. కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలో జరిగిన ప్రజా గళం కార్యక్రమానికి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీశైలం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి గార్ల సమక్షంలో వైఎస్ఆర్సిపి పార్టీని వీడి ప్రముఖ నాయకుడు బుడ్డారెడ్డి గారి శ్రీనివాస్ రెడ్డి , ఆయన పెద్ద కూతురు బుడ్డారెడ్డి గారి యశస్విని రెడ్డి సీతారాంపురం గ్రామం సర్పంచ్, ఆయన చిన్న కూతురు బుడ్డా రెడ్డి గారి తేజస్విని రెడ్డి మహానంది మండలం ఎంపీపీ , మరియు మహానంది మండలం నుండి మాజీ ఎంపీపీ, మాజీ దేవస్థానం చైర్మన్, స్టేట్ గ్రీనరీ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ బసిరెడ్డి నాగభూపాల్ రెడ్డి తదితరులు ఆలూరు నియోజకవర్గంలో చంద్రబాబు నాయుడు గారి హెలిప్యాడ్ వద్ద ప్రత్యేక బస్సులో కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి నారా చంద్రబాబు నాయుడు గారు ఆహ్వానించారు. అందరూ పార్టీ విజయం కోసం పనిచేయాలని కోరారు.











EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**